# కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి జాతరలో భక్తి వైభవం

### ఆయూబ్ ప్రసంగంతో ఉత్సాహం నింపిన ప్రభ బండ్ల ర్యాలీ

**తొలి సమయం కొత్తగూడ 04 మార్చి 2026**

గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆహ్వానం మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ప్రభ బండ్ల ర్యాలీని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా మొహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, “కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి జాతర ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొస్తోంది. భక్తుల విశ్వాసం, ఐక్యతే ఈ జాతర యొక్క అసలు బలం. ఇలాంటి పుణ్యకార్యాలలో భాగస్వామ్యం కావడం నాకు గర్వకారణం. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, అభివృద్ధి కలగాలి” అని అన్నారు.అలాగే గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జాతరను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని జాతర వేడుకలను మరింత ఘనంగా మార్చారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు : 2టౌన్ సీఐ ప్రతాప్

### - పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రిమాండ్

**తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 04:**

పోలీసుల విధులకు ఆటంకం కలిగించి దురుసుగా ప్రవర్తించిన కేసులో ఓ వ్యక్తిని కొత్తగూడెం 2టౌన్ పోలీసులు రిమాండ్ కు పంపారు. 2టౌన్ సీఐ ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల ప్రశాంత్ నగర్ లో జరిగిన భూవివాదం కేసు విచారణకు వెళ్లిన పోలీస్ అధికారి, సిబ్బందిపై సీఆర్. పి క్యాంపుకు చెందిన పులిచర్ల ఆదిత్య (వయసు 36) అనే వ్యక్తి ఉద్దేశ పూర్వకంగా తిరగబడి , అనుచితంగా ప్రవర్తిస్తు, దురుసుగా మాట్లాడి పోలీస్ సిబ్బందిని తిడుతు వారి విధులకు ఆటంకం కలిగించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆదిత్య ను రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ డి ప్రతాప్ మాట్లాడుతు 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు, అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని ప్రతి ఒక్కరు చట్టబద్దంగా నడుచుకోవాలన్నారు.

# వైభవంగా రంగని రథోత్సవం

### - ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించిన ఆలయ ధర్మకర్త శ్రీ కృష్ణదేవరావు

### స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 4**

వేలాదిక తరలి వచ్చిన భక్తులు.శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో నిర్వహించిన రంగని రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. తెల్లవారుజామునే వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.రథోత్సవాన్ని ఆలయ ధర్మకర్త శ్రీకృష్ణదేవ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.

వేదమంత్రాల నడుమ స్వామివారిని అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. రథం కదిలిన ప్రతి క్షణం “గోవిందా గోవిందా” నినాదాలతో మారుమోగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు.ఈ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. అలాగే కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు భక్తులకు పులిహోర, మంచినీరు, అరటిపండ్లు వితరణ చేసి సేవాభావాన్ని ప్రదర్శించారు.అదేవిధంగా స్థానిక వాలీబాల్ క్రీడాకారులు కూడా ముందుకు వచ్చి రథోత్సవానికి తరలివచ్చిన భక్తులకు మంచినీరు అందిస్తూ సహకరించారు. గ్రామ ప్రజల సమిష్టి కృషితో నిర్వహించిన ఈ రథోత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహంతో, భక్తి పారవశ్యంతో వైభవంగా ముగిసింది.

# మస్జిద్‌లో నిరంతర సేవలందిస్తున్న జామియా మస్జిద్ యువత



### - జామియా మస్జిద్ యూత్ సేవలను కొనియాడుతున్న ప్రముఖులు

**తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 04 :**

రంజాన్ మాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లింలు అందరికీ అత్యంత పవిత్రమైనది. చంద్రుడి దశలపై ఆధారపడి రంజాన్ తేదీలు మారుతూ వస్తుంటాయి. ఇస్లామిక్ క్యాలెండర్ లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంగా జరుపుకుంటారు. ఈ మాసంలో ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెల రోజులపాటు నియమనిష్ఠలతో గడిపిన ముస్లింలు ఇక రంజాన్ పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఇందులో భాగంగానే కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలోని జామియా మస్జిద్ లో వందల మంది ముస్లిం లు పవిత్ర రంజాన్ మాస ఉపవాసాలను పవిత్రంగా ఆచరిస్తారు. ఈ మస్జిద్ కు నియోజకవర్గం నలుమూలల నుంచి ముస్లింలు ఉపవాస దీక్ష విరమణ (ఇఫ్తార్) ను పాటించేందుకు వస్తుంటారు. ఇక్కడికి వచ్చే రోజే దార్లను ఇఫ్తార్ ను అందించేందుకు జామియా మస్జిద్ యువత అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటారు. ఇఫ్తార్ సమయంలో కావలసిన అన్ని సదుపాయాలను వారు దగ్గరుండి చూసుకుంటారు. తాము రోజాను పాటిస్తూ, ఇతర రోజే దార్లకు వీరు అందించే సేవలను పలువురు ప్రముఖులు కొనియాడుతున్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో మాత్రమే జామియా మస్జిద్ లో తయారయ్యే గంజి ని అస్వాదించేందుకు వందల్లో ఇక్కడికి వస్తుంటారు. మస్జీద్ కు వచ్చే వాళ్లకు కావాల్సిన సదుపాయాలను అందించడమే కాకుండా ఇఫ్తార్ అనంతరం మస్జీద్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న యువతకు ఆ అల్లాహ్ అనుగ్రహం ఉండాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు.

# ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించిన కుమ్మరి గోవిందు

**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 4**

శ్రీ రంగనాయక స్వామి రథోత్సవానికి విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి వారిని శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు శాలువాతో సన్మానం చేయడం జరిగింది.